## కుట్టు మిషన్ అందజేసిన 'కోరుకంటి'



మహిళకు కుట్టు మిషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, సెప్టెంబర్ 30 : రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా అంకిత యాత్రలో ఇచ్చిన హామీ మేరకు శనివారం 44వ డివిజన్‌కు చెందిన రబియా బేగంకు కుట్టు మిషన్‌ను ఎమ్మెల్యే చందర్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ, నియోజక వర్గంలోని ప్రజల సమస్యను పరిష్కరించడానికి ఈ యాత్రను చేపట్టినట్లు తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, వేణు, సతీశ్, రమేశ్, రాజు, స్వరూప, రాణి ఉన్నారు.

## క్రమశిక్షణతో ముందుకు సాగాలి



వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 30: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగితే విజయావకాశాలు సొంతమవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్‌లో గల మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 2023–24 విద్యాసంవత్సరానికి నూతనంగా డిప్లమోలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సి నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిప్లమో విభాగాధిపతులు అనిల్‌కుమార్, శ్రీధర్, భరత్‌కుమార్, అర్షియా, అకౌంట్స్ ఆఫీసర్ పవన్‌కుమార్, పలువురు పాల్గొన్నారు.

## ఓదెలలో 'మేరీ మాటి మేరా దేశ్'



ఓదెల: ఓదెలలో మట్టిని సేకరిస్తున్న పోస్టల్ ఉద్యోగులు, నాయకులు

ఓదెల, సెప్టెంబర్ 30: పెద్దపల్లి డివిజన్ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఓదెలలో శనివారం స్వచ్ఛతా హీ సేవాతోపాటు మేరి మాటి మేరా దేశ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో స్వచ్ఛ కార్యక్రమంలో పరిసరాలను శుభ్రం చేసి, భక్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఓదెలలో మేరి మాటి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ప్రభాకర్, తపాలా శాఖ ఏఎస్‌పీ సునీల్, ఇన్‌స్పెక్టర్ మోహన్, మాజీ సర్పంచ్ మహేందర్, గ్యాస్ డీలర్ సత్యనారాయణ, పోస్టల్ ఉద్యోగులు ఆవిడపు స్వామి, ఆడెపు శివ, మాటూరి రత్నం, సూత్రాల రవి, రాజకుమార్, రఘు, నాయక్, మంగ, రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఓటింగ్‌పై అవగాహన సదస్సు

మంథని రూరల్(ముత్తారం),సెప్టెంబర్ 30: ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, రామకృష్ణాపూర్, సీతంపేట, అడవిశ్రీరాంపూర్, ముత్తారం గ్రామాల్లో ఈవీఎం, వీవీప్యాట్ మిషన్లపై ఓటింగ్ సరళిని ప్రజలకు ఆర్‌ఐ శ్రీధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం

- ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి



ఓదెల: మాట్లాడుతున్న ప్యాక్స్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ఓదెల, సెప్టెంబర్ 30 : పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ప్యాక్స్ కార్యాలయంలో సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో సీఈవో గోలి అంజిరెడ్డి సంఘ కార్యకలాపాల నివేదికను రైతులకు చదివి వినిపించారు. రైతులకు రుణాలిచ్చే సమయంలో మార్ట్‌గేజ్ పద్ధతిని తీసివేయాలని కోరుతూ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, ఎరువులను అందుబాటులో ఉంచడం, స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను ఎప్పటికప్పుడు అందిస్తూ జిల్లాలోనే పొత్కపల్లి సంఘాన్ని 'ఏ' క్లాస్‌లోకి తీసుకురావడం శుభపరిణామన్నారు. సమావేశంలో సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, రెడ్డి శ్రీనివాస్, అంబాల కొమురయ్య, వినకొండ అశోక్, శనిగరపు రమేశ్, కట్కూరి సమ్మిరెడ్డి, ఆర్‌బీఎస్ గ్రామాధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు మూల ప్రేంసాగర్‌రెడ్డి, ఆళ్ల సుమన్‌రెడ్డి, బొంగోని శ్రీనివాస్‌గౌడ్, కొట్టె దేవేందర్, చింతం కుమారస్వామి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జయహో కేసీఆర్..

- 28వ డివిజన్‌లో పాలాభిషేకం
- నిధుల మంజూరు హర్షం



28వ డివిజన్‌లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ ఇంజపురి పులేందర్

కోల్‌సిటీ, సెప్టెంబర్ 30 : ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అభివృద్ధి దూతగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని నగర పాలక సంస్థ 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ పేర్కొన్నారు. కార్పొరేషన్‌ను మరింత అభివృద్ధి పర్చేందుకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరగానే రూ.100 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. డివిజన్‌లో శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కేసీఆర్, రామగుండంలో కోరుకంటి చందర్ గెలుపు తథ్యమన్నారు. ఆదివారం గోదావరిఖనిలో ఐటీ, ఇండస్ట్రీయల్, ఇతర అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేయుచున్న మంత్రి కేటీఆర్ పాల్గొనే దశాబ్ది ప్రగతి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు వంగ శ్రీనివాస్, మండ రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం దశాబ్ది ప్రగతి సభ విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. డివిజన్ నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించి విజయవంతం చేయాలని తీర్మానించారు.

# లక్ష్యంతో ముందుకు సాగాలి

- ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి



కార్యక్రమంలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



పెద్దపల్లి రూరల్: ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 30: విద్యార్థులుగా ఒక లక్ష్యంతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి సూచించారు. పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శనివారం ట్రినిటీ డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు ప్రవాహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దాసరి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల కలను నిజం చేసేందుకు కష్టపడి చదువాలని కోరారు. ఇక్కడ శాతవాహన యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండీ జాఫర్ జరీ, ట్రినిటీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ నీతారెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

## ఓదెలకు చేరిన బతుకమ్మ చీరెలు

ఓదెల, సెప్టెంబర్ 30: తెలంగాణ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు దసరా పండుగ సందర్భంగా పంపిణీ చేయనున్న బతుకమ్మ చీరెలు శనివారం ఓదెలకు చేరాయి. శనివారం మధ్యాహ్నం ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో సెర్ప్ ఏపీఎం లతామంగేశ్వరి చీరెలను దింపారు. ఈ సందర్భంగా ఎంపీపీ కునారపు రేణుకాదేవి చీరెలను చూసి మురిసిపోయారు. ఓదెల మండలంలోని 22 గ్రామాలకు 15020 చీరెలు వచ్చాయి.



ఓదెల: బతుకమ్మ చీరను చూపిస్తున్న ఎంపీపీ రేణుకాదేవి

## వలంటీర్లు సమాజ హితానికి పాటుపడాలి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 30: ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లుగా ఉన్న వారందరూ సమాజ హితం కోసం పాటుపడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వలలో గత ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌కుమార్, డాక్టర్ అర్జున్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు చేయాలి

ధర్మారం,సెప్టెంబర్ 30:విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు చేయాలని జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్ అన్నారు. ఈ మేరకు శనివారం నర్సింహులపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్ సంపాదకత్వంలో వెలువడిన 'పల్లె పరిమళాలు'పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం నాగుల రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీఎం షేక్ మాట్లాడుతూ పిల్లలు సృజనాత్మక ఆలోచనలు చేయాలని సూచించారు. ఇటీవలే బదిలీపై వెళ్లిన పూర్వ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్ అనూరాధ, ఎస్ఎంసీ చైర్మన్ రాజమల్లు పాల్గొనగా, సమన్వయకర్తగా సాయంపేట హెచ్‌ఎం జాడి శ్రీనివాస్ వ్యవహరించగా ఉపాధ్యాయులు రమేశ్, రాజేశ్, శ్రీధర్ రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, పుష్పలత, జ్యోతి, సతీశ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సభ్యులు చనిపోతే అంత్యక్రియలకు రూ.5 వేలు

సుల్తానాబాద్, సెప్టెంబర్ 30: సొసైటీలోని సభ్యులు మరణిస్తే అంత్యక్రియలకు రూ.5 వేలు ఇచ్చేందుకు సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించుకున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. సింగిల్‌విండో సాధారణ సమావేశం శనివారం సంఘ కార్యాలయంలో నిర్వహించారు. చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్న సుల్తానాబాద్ సొసైటీలో సభ్యులకు మరిన్ని లాభాలు చేకూరేలా పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ఇక్కడ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె. అశోక్‌కుమార్, సర్పంచ్ కె. విజేందర్, డైరెక్టర్లు పన్నాల రాములు బండ గోపయ్య, ముద్దసాని సురేష్‌రెడ్డి, కూకట్ల ఓదెలు, మేకల రాజయ్య, ఉస్మేం గణేశ్, తెలుకుంట సుగుణాకర్, మానుపాటి పోచమ్మ, గెల్లు పద్మ, సంఘం కార్యదర్శి సంతోష్, సిబ్బంది రాజు, శ్యామ్, నాగరాజు, మహేష్, సంధ్య, రమ, సరిత, ప్రవీణ్, జయంతి కుమార్‌లున్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి, సెప్టెంబర్30: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జల్ల అరుణశ్రీ సూచించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్వచ్ఛతా హీ సేవా గార్బేజ్ ఫ్రీ ఇండియా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుదాం.. మనమంతా శ్రమదానం చేద్దాం.. నినాదంతో నేటి ఉదయం 10 గంటల నుంచి ఒక గంట శ్రమదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్, పెద్దపల్లి జిల్లా సఖీ కేంద్రం సెంటర్ అడ్మిన్ స్వప్న, స్టాఫ్ కే సౌజన్య, కే శ్రీనివాస్, కే ఆశ్రిత, కే శ్వేత పాల్గొన్నారు.